క్లుప్తంగా

ఉత్సవాలకు రండి సార్!

- తంబళ్లపల్లె ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక ఇస్తున్న ఆలయ సిబ్బంది

సదుం: బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని ఆలయ ఈఓ చంద్రమౌళి బుధవారం ఆహ్వానించారు. ఎర్రాతివారిపల్లెలోని ఆయన స్వగృహంలో కలిసి వేదపండితుల ఆశీర్వచనంతో ఆహ్వాన పత్రిక అందజేశారు.

ఎఫ్‌ఏ-2 టాపర్లకు అభినందన



కొలమాసనపల్లె హైస్కూల్ టాపర్లతో ఉపాధ్యాయులు

పలమనేరు: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేలా ఎఫ్‌ఏ-2(ఫార్మేటివ్ అసెస్‌మెంట్)లో టాపర్లు నిలిచిన మండలంలోని కొలమాసనపల్లె హైస్కూల్ విద్యార్థులకు ఎంఈఓ లీలారాణి, టీచర్లు అభినందించారు. టాపర్లకు బహుమతులను అందజేశారు. ఇదే కార్యక్రమాన్ని మండలంలోని పలు పాఠశాలల్లోనూ నిర్వహించారు. హెచ్‌ఎం ఈశ్వరప్రసాద్, టీచర్లు పాల్గొన్నారు.

అండర్-17 స్కూల్ గేమ్స్ కబడ్డీ జట్ల ఎంపిక రేపు

చౌడేపల్లె: ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్-17 స్కూల్ గేమ్స్ బాల బాలికల కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక పోటీలను ఈనెల 13న శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం నాగరాజారెడ్డి , ఆర్గనైజింగ్ కార్యదర్శి రామచంద్ర బుధవారం తెలిపారు. హాజరయ్యే క్రీడాకారులు 2007 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వారై ఉండాలని, హైస్కూల్ లేదా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ ఉండాలన్నారు. బాలబాలికలు 55 కేజీలలోపు బరువు ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని కోరారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు నవంబర్‌లో చౌడేపల్లెలో నిర్వహించనున్న అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఇతర వివరాలకు 9440934507, 9652935524లో సంప్రదించాలని కోరారు.

‘సురక్ష’తో అందరికీ ఆరోగ్యం



పెద్దపంజాణి :శిబిరానికి హాజరైన ప్రజలు



పెద్దపంజాణి :రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారులు సురియన్, కావ్య

ముత్తుకూరులో 411 మందికి..

పెద్దపంజాణి: మండలంలోని ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారులు సురియన్, కావ్య, నందిని, మురళి 411 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇద్దరిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. సర్పంచ్ వెంకట్ భార్గవ్, జెడ్పీటీసీ సుష్మకీర్తి, సింగిల్ విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, ఎంపీటీసీ పద్మ, పలువురు అధికారులు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కల్లుపల్లెలో 259 మందికి..

గంగవరం: మండలంలో కల్లుపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 259మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వీరిలో 12మందిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేసినట్టు వైద్యాధికారి మల్లికార్జున్‌రెడ్డి చెప్పారు. జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి శిబిరాన్ని ప్రారంభించారు. వైస్ ఎంపీపీ ఉమాదేవి, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశాలు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

వెంగంవారిపల్లెలో 214 మందికి..

బైరెడ్డిపల్లె: మండలంలోని వెంగంవారిపల్లె సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 214 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు విజయ్‌చంద్ర, పద్మావతి తెలిపారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, సర్పంచ్ రవిచంద్ర, ఎంపీటీసీ జగదీష్, ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, తహసీల్దార్ కుమారస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భీమగానిపల్లెలో 285మందికి..

పుంగనూరు: మండలంలోని భీమగానిపల్లె సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మెడికలాఫీసర్ డాక్టర్ సల్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో వైద్యులు నిరంజన్, ప్రశాంత్, సృజన, తేజశ్విని, కిరణ్మయి , సిబ్బంది మొత్తం 285 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో చక్కెర, రక్తపోటుతో 63మంది బాధపడుతున్నట్టు గుర్తించారు. 29 మందికి మెరుగైన వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణ, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, బోయకొండ చైర్మన్ నాగరాజారెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

చారాలలో 326 మందికి..

చౌడేపల్లె: మండలంలోని చారాల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 326 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే జగనన్న కంటి వెలుగు కార్యక్రమంలో అవసరమైన రోగులకు కళ్లద్దాలను అందజేశారు. ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. సర్పంచులు విజయకుమారి, ఓబుల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, ఎంపీటీసీ శ్రీరాములు, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్, కో-ఆప్షన్ మెంబరు సాదిక్‌బాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్నెమ్మగారిపల్లెలో 350 మందికి..

సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారులు బాలాజి, అనురాధ, శివప్రతాప్, మహేష్ 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు .తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్,నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు.సర్పంచులు వనజమ్మ, విమల, ఎంపీటీసీ సభ్యురాలు సర్వేశ్వరమ్మ, ఉప సర్పంచ్ సూర్యనారాయణ, ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తిమ్మానాయనపల్లెలో 338 మందికి..

సదుం: మండలంలోని తిమ్మానాయనపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 338 మందికి బుధవారం వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ చరణ్, సుచిత(జనరల్), మదన్‌మోహన్(ఆర్థో), మనీష్ (ఈఎన్‌టీ) పరీక్షలు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ లోకనాథరెడ్డి, వాసు పాల్గొన్నారు.

దిగువ పోకలవారిపల్లెలో 236మందికి..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని దిగువ పోకలవారిపల్లె సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 236 మందికి వైద్య పరీక్షలు చేశారు. మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నాదమునిరెడ్డి, ఉమాదేవి,నాగరాజ ప్రసాద్, శ్రీనివాసులు, గంగయ్య, గోవిందరెడ్డి, వెంకట రెడ్డెప్ప, ప్రసాద్, వైద్యు పాల్గొన్నారు.

కెంపసముద్రంలో 274మందికి..

రామకుప్పం: మండలంలోని కెంపసముద్రం సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 274 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి దీప, డాక్టర్లు లోకేష్, అల్తాఫ్ హుస్సేన్ రోగులను పరీక్షించారు. ఎంపీపీ సుబ్రమణ్యం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి మాట్లాడారు. సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ టౌన్ అధ్యక్షుడు అప్పి, పలువురు నేతలు పాల్గొన్నారు.

చిన్నారిదొడ్డిలో 227మందికి..

శాంతిపురం : మండలంలోని చిన్నారిదొడ్డిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 361మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. సురక్ష ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరినాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ పట్టాభి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ సుకుమార్, పలువురు సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కెంపసముద్రం: శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న వైద్యాధికారిణి దీప



పులిచెర్ల : కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ



గంగవరం : కల్లుపల్లెలో..



బైరెడ్డిపల్లె: వెంగంవారిపల్లెలో..



పుంగనూరు : భీమగానిపల్లెలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్లు సల్మా, కిరణ్మయి



చౌడేపల్లె: చారాలలో..



సోమల: రోగులను పరీక్షిస్తున్న గైనకాలజిస్ట్ అనురాధ



సదుం: రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు



శాంతిపురం : రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను ఇస్తున్న నాయకులు, అధికారులు

చిరుత సంచారం!

పలమనేరు: కౌండిన్య అడవిలో గత కొన్నాళ్ల నుంచి మేకలు, లేగదూడలు మృత్యువాతపడుతున్నాయి. దీంతో అడవిలోకి పశువులు, మేకలను మేతకు తీసుకెళ్లడానికి పశుకాపరులు ఆందోళన చెందుతున్నారు. మూడు నెలల క్రితం బైరెడ్డిపల్లె మండలంలోని గౌనితిమ్మేపల్లె అటవీ సమీప పొలాల వద్ద ఓ లేగదూడ మృతిచెందగా, మరో దూడ గాయపడింది. ఇది హైనా దాడి కావొచ్చని అప్పట్లో అటవీశాఖ అధికారులు కొట్టి పడేశారు. తాజాగా మంగళవారం సాయంత్రం మొగిలిఘాట్‌లో చిరుత కనిపించడంతో దాన్ని ఓ వ్యక్తి తన సెల్‌ఫోన్‌లో క్లిక్ మనిపించాడు. దీంతో అటవీశాఖ అధికారులు సైతం ఆందోళనలో పడ్డారు. ఏదేమైనా ఇప్పుడు చిరుత సంచరించిన ప్రాంతానికి సమీపంలోని జగమర్ల, గాంధీనగర్, మొగిలి తదితర అడవీ శివారు పల్లెల వాసులకు చిరుత భయం తప్పడం లేదు.

క్రీడలతో కూడా భవిత

కుప్పంరూరల్: క్రీడలతో కూడా భవితకు బాటలు వేసుకోవచ్చని జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. బుధవారం కుప్పం మండలం టి.సదుమూరులో త్రోబాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఎంపీపీ అశ్విని, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్, జెడ్పీటీసీ ఏడీఎస్ శరవణ, ప్రధానోపాధ్యాయులు పద్మనాభరాజు, టీచర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటారు



పులిచెర్ల(కల్లూరు): కల్లూరు హైస్కూల్లో బుధవారం నేషనల్ గ్రీన్‌కోర్ సభ్యులు వెంకట సిద్దులు, రాజేంద్ర విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కల్లూరు ఎస్‌ఐ రవిప్రకాష్ రెడ్డి, హెచ్‌ఎం శ్రీవాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు సన్మానం

పులిచెర్ల(కల్లూరు): మంగళంపేట హైస్కూల్లో పని చేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన హెచ్‌ఎం గిరిప్రకాష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుబ్రమణ్యం, పార్థసారథి, రమేష్‌కు సహచర ఉపాధ్యాయులు బుధవారం వీడ్కోలు సన్మానం చేశారు. ఎంఈఓ తాతయ్య, హెచ్‌ఎం ఫజురుల్లా పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి

రొంపిచెర్ల: సమాజంలో బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గురుకుల పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ దినేష్‌కుమార్ నాయక్, కేజీబీవీ ప్రత్యేక అధికారి సుజాత, సీహెచ్‌ఓ కాంతమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ పంకజ, ఎంఎల్‌హెచ్‌పీ గీతశ్రీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సోమల: స్థానిక ఎస్‌కేవీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ బాలిక దినోత్సవంలో జిల్లా వైద్య, విద్యాధికారి గుణశేఖర్, జిల్లా గణాంక అధికారి జార్జ్ మాట్లాడారు. జనాభాలో బాలికల నిష్పత్తిని పురుషుల నిష్పత్తికి సమానంగా ఉంచేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘బేటీ బచావో బేటీ పడావో’, ‘సేవ్ ద గర్ల్ చైల్డ్’ కార్యక్రమాలను గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ గంగాధరం నాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయరాం, సీహెచ్‌ఓ అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జన్మదినం.. సామాజిక సేవలు ఘనం

- పలుచోట్ల అన్నదానాలు
- రూ.15లక్షల విలువైన హోమియో మందులు పంపిణీ

పుంగనూరు/పలమనేరు/కుప్పం : రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం పురస్కరించుకుని బుధవారం పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుంగనూరులో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర జానపద కళల సంస్థ అధ్యక్షుడు కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ చైర్మన్ నాగరాజారెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, ఎంపీడీఓ నారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు వేడుకలు నిర్వహించారు. పార్టీ నేత డాక్టర్ శివ ఆధ్వర్యంలో పట్టణంలో 65 వేల మందికి సుమారు రూ.15 లక్షల విలువ చేసే హోమియో మందులను ఇంటింటికీ పంపిణీ చేశారు. అలాగే రాజేష్ ఆధ్వర్యంలో 2 వేల మందికి అన్నదానం చేశారు. తుంగామంజునాథ్ ఆధ్వర్యంలో శ్రీ విరూపాక్షి మారెమ్మ ఆలయంలో పూజలు చేసి టెంకాయలు కొట్టారు. అంబేద్కర్ సర్కిల్‌లో దళిత నాయకులు సంబరాలు నిర్వహించారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత, కౌన్సిలర్లు పూలత్యాగరాజు, నరసింహులు, నటరాజ, కాళిదాసు, రెడ్డెమ్మ, కిజర్‌ఖాన్, రేష్మా, అర్షద్‌అలి, సాజిదాబేగం, భారతి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

- చౌడేపల్లెలోని మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో మంత్రి పేరిట ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలను కొట్టారు. బస్టాండులో సర్పంచ్ వరుణ్ భరత్, మాజీ ఎంపీపీ రెడ్డిప్రకాష్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ కేక్ కట్ చేశారు. పెద్దిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి హాజరయ్యారు. కొండామర్రిలో సర్పంచ్ జయసుధమ్మ, నాగభూషణరెడ్డి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ రామమూర్తి, వైస్ ఎంపీపీలు సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, చిత్తూరు రాధాకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, ఏఎంసీ కమిటీ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, నేతలు పాల్గొన్నారు.
- సోమల బస్టాండు కూడలిలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి కేక్‌కట్ చేశారు. అనంతరం 400 మంది పేదలకు అన్నదానం చేశారు. ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రభాకర, జిల్లా పార్టీ కార్యదర్శి శీలం భాస్కర్, మైనారిటీ మండల కన్వీనర్ మస్తాన్ వలీ, నేతలు మసూద్, శీలం గణేష్, బెంగళూరు సాంబశివయ్య, శ్రీరాములు, వెంకటరెడ్డి, రమణారెడ్డి, వేముల హరినాథ్, జయరాం, సురేంద్ర రెడ్డి, పుష్పావతి, రాజేశ్వరి, వసంతమ్మ, రవీంద్రరెడ్డి, రాశెట్టి మధు, మొగిళప్పగారి శ్రీనివాసులు, మనురాయల్, బగ్గిడి నాగరాజ, నిరంజన్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి,షేక్ బాషా, సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఎంపీ రెడ్డెప్ప, నాగభూషణం

- సదుంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. అంతకుముందు నేతాజీ, వైఎస్సార్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.
- పులిచెర్ల(కల్లూరు)మండలంలోని దిగువపోకలవారిపల్లెలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి అన్నదానం చేశారు. పులిచెర్ల, దేవళంపేట కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, కల్లూరులో కూడా మంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాదమునిరెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, పోకల చంద్ర, ప్రభాకర్, రాఘవరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, నాగరాజ ప్రసాద్, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.
- రొంపిచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం, శ్రీ సాయి ద్వారక కళాశాల, గానుగచింతలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వారపుసంతలో అన్నదానం చేశారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, నాయకులు చెంచురెడ్డి, విజయశేఖర్, నూలు రెడ్డెప్ప, కోటా వెంకటరమణ, కరీముల్లా, సదాశివరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, జి. రామచంద్రారెడ్డి, చింతల ద్వారకనాథరెడ్డి, రమణారెడ్డి, శ్రీనాధనాయుడు, రామనారాయణరెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలాజి, హరికృష్ణారెడ్డి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.
- పలమనేరు మండలంలోని టి.వడ్డూరులో నిర్వహించిన మంత్రి జన్మదిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రంగన్న, ఆస్పత్రి కమిటీ అధ్యక్షులు చెంగారెడ్డి, సర్పంచులు మునస్వామి, జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు సుబ్బిరెడ్డి, ఆదిశేఖరం పాల్గొన్నారు.
- పెద్దపంజాణి మండలం రాయలపేట పీహెచ్‌సీలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సుహేల్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సరస్వతి గుర్నాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగిరెడ్డి, గట్టప్ప, ఉదయ్, అంజాద్ పాల్గొన్నారు. అలాగే రాయలపేటలో జెడ్పీ ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అంజమ్మ, సర్పంచ్ అరుణ, పార్టీనేతలు మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు.
- బైరెడ్డిపల్లెలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్ వెంకటేష్, వైస్ సర్పంచ్ తబ్రాజ్, వైఎస్సార్ సీపీ నేతలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, మంజునాథ్, కుమార్ పాల్గొన్నారు.

వికోట: జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకల్లో ఎంపీపీ యువరాజ్, మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పీఎన్ఎస్ నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబు, సింగ్‌విండో చైర్మన్ శ్రీరాములరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, సర్పంచ్ దామోదర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కుప్పం/రామకుప్పం: కుప్పం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకల్లో జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు. రామకుప్పంలోనూ ఘనంగా నిర్వహించారు.



చౌడేపల్లె బస్టాండులో..



సోమలలో..



సదుంలో..



పులిచెర్ల : దిగువపోకలవారిపల్లెలో..



రొంపిచెర్లలో..



బైరెడ్డిపల్లెలో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



పుంగనూరు మండల పరిషత్ కార్యాలయంలో..



కుప్పం : మున్సిపల్ కార్యాలయంలో..

శాస్త్రోక్తంగా ఉత్సవాలు

గంగవరం: మండలంలోని టీటీడీ అనుబంధ కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో మూడవ రోజు బుధవారం స్వామివారికి పవిత్ర సమర్పణ గావించారు. విశేష హోమాలు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకోనేటిరాయస్వామికి స్నపన తిరుమంజనం, పవిత్ర జలాలతో సహస్రాభిషేకం అనంతరం మహా మంగళ హారతులను సమర్పించారు. తరువాత పవిత్రాలను మూలస్థానంలోని స్వామిఅమ్మవారికి, పరివార దేవతలకు సమర్పించారు.



శ్రీకోనేటిరాయస్వామికి స్నపన తిరుమంజనం